ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

మంగళవారం 06 అక్టోబర్ 2026

2036 ఒలింపిక్స్ రేసులో ఇండియా..ఏడుగురి మధ్య బిగ్ ఫైట్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్,అక్టోబర్ 6:



2036 ఒలంపిక్స్ హోస్టింగ్ కోసం ఇండియా దౌడ్‌లో ఉంది.. ఐవోసీ విడుదల చేసిన రోడ్‌మ్యాప్ ప్రకారం భారత్‌తో పాటు జర్మనీ, హంగేరీ, ఖతార్, కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ కలిపి మొత్తం 7 దేశాలు రేసులో ఉన్నాయి. హోస్టింగ్ కోసం దేశాలు పాటించాల్సిన రూల్స్, గైడ్‌లైన్స్, స్టెప్-బై-స్టెప్ బిడ్డింగ్ ప్రాసెస్‌ను ఐవోసీ ప్రకటించింది. భారత్‌కు ఆతిథ్యం దక్కితే దేశంలో తొలిసారి ఒలింపిక్స్ జరగనున్నాయి. దీంతో ఇండియన్ స్పోర్ట్స్‌కు గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై బిగ్ బూస్ట్ లభించే ఛాన్స్ ఉంది. ఇంటర్నేషనల్ స్టాండర్డ్ స్టేడియాలు, స్పోర్ట్స్ ఇన్‌ఫ్రా అభివృద్ధిపై కేంద్రం ఫోకస్ పెట్టింది. ఇప్పుడు బిడ్‌లో ఎవరి ప్లాన్ ఎలా ఉంటుందోనని స్పోర్ట్స్ సర్కిల్స్‌లో జోరుగా చర్చ నడుస్తోంది..



కౌశిక్ రెడ్డి కేసు.. కమిటీ మీటింగ్ పోస్ట్‌పోన్..!

2లో.. 13న అసలు సీన్



కేంద్ర కేబినెట్ బూమ్ బూమ్ ధమాకా..

రూ. 10,000 కోట్ల ఫండ్‌తో ఇచ్చిపడేసే ప్లాన్!



మెట్ల మీద సెకండ్ లేడీ తడబాటు..యూఎస్ సెక్యూరిటీపై ఇచ్చిపడేసే నెటిజన్ల నెగెటివిటీ!



పిల్లుల చోరీల పక్కా వియత్నాం గేమ్.. క్యాట్ మీట్ గ్యాంగ్‌కి పోలీసుల ఇచ్చిపడేసే షాక్!

- "భాయ్..నన్ను వదిలేయండిరోయ్!"
- "నన్ను వీఐపీని చేసిర్రు..నడి రోడ్డు మీద పడేసిర్రు!"
- నా సూరత్ కు ఇంకా పోలీస్ సెక్యూరిటీ..
- "మేరేకో 2.50 క్రోర్ మే సర్కార్ కు బేజ్ దియా
- ఓనర్ దిన్ధాస్ సెట్ హోగయా...
- లేకిన్ ఇజ్జత్ మాత్రం నయి దియా!
- మంత్రులు చూసి పోయిర్రు..
- పక్క నుంచి "సీఎం సాబ్ పోయిండు..
- కిషన్‌రెడ్డి సాబ్ గోస పెట్టిండు..
- అయినా నా కర్మకు ఫుల్‌స్టాప్ లేదు!"
- అంబర్‌పేట్ మట్టి కుప్ప స్పెషల్ వాయిస్.!



హలో.. నేను మీ దలిందర్ మట్టి కుప్పను.!

ప్లీజ్.!.నా గోస వినుర్రి...!!

ఐదేండ్లుగా జనం తిట్టినాక్క తిట్లు తిడుతుర్రు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 6: "అరె ఏందిరా ఇది..? ఒకప్పుడు నేను నార్మల్ జమీన్ గా ఉండేటోడ్ని. మా ఓనర్ నన్ను సర్కారోళ్లకు రూ.2.50 కోట్టకి అమ్మేసి జేబులో పైసలేసుకొని 'చల్ హటో' అని సైలెంట్ అయిపోయిండు. నన్నేమో అంబర్‌పేట్ నడిరోడ్డు మీద పడేసిర్రు.. వచ్చేటోడు 'ఏందిరా ఈ దరిద్రం' అంటాడు, పోయేటోడు 'ఏం గందరగోళంరా భాయ్' అంటాడు. అరె.. నా గల్తీ ఏముందిరా ఇందులో..? పాపం నేను సెంట్ కొట్టుకోడానికి మనిషినా కాదు కదా మట్టి కుప్పనాయే.. మీరే తీసుకొచ్చి పడేసిర్రు కదరా బాస్.. అని పాపం ఆ మట్టి కుప్ప తన గోడు వెళ్లబోసుకుంటోంది.

రూ.2.50 కోట్లకు అమ్మేశారు.. ఐదేళ్లుగా మట్టి కుప్పగా పడేశార్రా!

అంబర్‌పేట్ ఫ్లైఓవర్ కింద నేనున్నా.. ఒకప్పుడు నేను కూడా మామూలు నేలనే రా బై.. కానీ.. ఇప్పుడు చూస్తే మాత్రం "ఏంది రా ఈ దరిద్రపు మట్టి కుప్ప?" అని జనం తిట్టుకుంటున్నారు. నా తప్పేంటో నాకే అర్థం కావట్లేదు. నన్ను మా ఓనర్ సర్కారుకు రూ. 2.50 కోట్లకు అమ్మేసి చేతులు దులుపుకున్నాడు. అప్పటి నుంచి నా బతుకు ఇలా అయిపోయింది!

"మతం రంగు పూశారు.. మట్టితో మేకప్ చేశారు!"

నా మీద ఏదో ఒక ముద్ర వేసి, కొన్నేండ్లు చుట్టూ బ్యారికేడ్లు పెట్టి, ఐదేళ్లుగా వీఐపీ లెవల్లో పోలీస్ కాపలా పెట్టారు. కానీ నన్ను మాత్రం ఎప్పుడు తొలగిస్తారో చెప్పేవాడు లేడు. పగలు జనం నా వైపు చూసి తిట్టుకుంటారు.. రాత్రి పోలీసులు నా పక్కన డ్యూటీ చేస్తారు. "ఇది ఏం ఖర్మరా బాబూ!" అనుకుంటూ నేనే మట్టిలో కలిసిపోతున్నా!

"మంత్రి సాబ్ వెళ్లారు.. సీఎం సాబ్ వెళ్లారు.. నేను మాత్రం ఇక్కడే!"

పొన్నం సాబ్, పొంగులేటి సాబ్.. నన్ను చూసి పోయిర్రు..చివరికి సీఎం రేవంత్‌రెడ్డి సాబ్ కూడా నా పక్కనుంచి చూసీ చూడనట్లు వెళ్లిండు. కానీ నా వైపు ఒక్కసారి చూసే టైమ్ ఎవరికీ దొరకలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సాబ్ నా గోసను సీఎం దృష్టికి తీసుకెళ్లారని విన్నా.. అయినా నా ఫైల్ మాత్రం ఇంకా ఎక్కడో "పెండింగ్.. పెండింగ్.. పెండింగ్!"

"సంతకాలు పెట్టారు..అధికారులను కలిశారు.. ఫలితం మాత్రం జీరో!"

నా గోస చూడలేక రాజకీయాలను దూరం పెట్టి నాయకులంతా ఒక్కటైర్రు .. మట్టి కుప్ప ఐక్య వేదిక స్థాపించి న్యాయ పోరాటానికి దిగిర్రు..వేలాది మంది సంతకాలు సేకరించిర్రు.

కలెక్టరమ్మ నుంచి జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్ కమిషనర్ వరకు అందరికీ నా గోస చెప్పార్రు. వేలాది మంది నా విముక్తి కోసం సంతకాలు పెట్టారు. "ఈ మట్టి కుప్పను వెంటనే తొలగించండి బాబూ" అంటూ సంఘాలు కూడా పోరాడుతున్నాయి.

"ఎంత తోపైనా చివరకు నాలోనే కలవాలె..ఈ చిన్న లాజిక్ మర్చిపోవొద్దు.."

మట్టి కుప్ప అడుగుతున్న అసలైన పాయింట్ ఇక్కడే ఉంది.."అయ్యా మనుషులారా.. ప్రకృతి అంటే కేవలం మీరే కాదురా భాయ్.. మట్టి, గాలి, నీరు, చెట్టూ పుట్ట అన్నీ కలిస్తేనే ఈ దునియా.. నాకేం కులం లేదు, మతం లేదు, వర్గం లేదు. రామ్ అయినా, అల్లా అయినా, జీసెస్ అయినా చెప్పేది ఒకటే.. అందరూ సుఖంగా ఉండాలని.. చివరకు అందరూ నాలోనే కలవాలి. ఈ చిన్న లాజిక్ తెలుసుకుంటే నాకు విముక్తి దొరుకుతది!

ఒక్కసారి నా మీద జాలి చూపుర్రి..

అయ్యా అధికారులూ.. రాజకీయ నాయకులారా...నన్ను ఎక్కడికైనా తీసుకెళ్లండి.. పార్క్‌లో పెట్టండి.. చెరువు పూడ్చడానికి వాడండి.. ఏదైనా చేయండి. కానీ మీకు మరో సారి దండం పెడుతున్నా..ఇలా అంబర్‌పేట్ నడిబొడ్డున శాశ్వత మట్టి కుప్పగా మాత్రం ఉంచకండి!



మూడేళ్లయినా పనులు స్లో..

కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే కాలేరు క్లాస్!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 6:

బాగ్ అంబర్‌పేట్ మోహిని చెరువు స్మశాన వాటిక పనులపై ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సీరియస్ అయ్యిండు. బీఆర్ఎస్ నేతలు బి. వెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ, మోర శ్రీరాములు ముదిరాజ్, చందు తదితరులతో కలిసి పనులను గ్రౌండ్‌లో ఇన్‌స్పెక్ట్ చేశారు. మూడేళ్లుగా పనులు నత్తనడకన సాగుతుండటంపై అసంతృప్తి వ్యక్తం చేసి జనాలకు ఇబ్బంది కాకుండా జల్దీగా కంప్లీట్ చేయాలె అంటూ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్ కుమార్, ఏఈ రామ్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి నాయక్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, స్మశాన నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కుట్టు మిషన్ పట్టుకో.. ఇంటికే ఇన్‌కమ్ తెచ్చుకో..కాలేరు పిలుపు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 6:

అంబర్‌పేట్ ఎస్ ఆర్ జీ ఫంక్షన్ హాల్‌లో పేద ముస్లిం మహిళలకు 200 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావుతో కలిసి లబ్ధిదారులకు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా కాలేరు మాట్లాడుతూ.. "సర్కార్ స్కీమ్స్‌ను సద్వినియోగం చేసుకోండి.. ఇంటి నుంచే దుస్తులు కుట్టి ఇన్‌కమ్ సంపాదించండి" అని సూచించారు. కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని మహిళలకు చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని వీహెచ్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మకు బిగ్ పిలుపు..

డ్రగ్స్‌కు నో చెప్పాలె.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 6:



అంబర్‌పేట్‌లో జరిగిన మహిళా చైతన్య సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కిర్రాక్ పిలుపునిచ్చారు. ఈ నెల 17న సాయంత్రం 5 గంటలకు అంబర్‌పేట్ ప్రజలంతా కులమతాలకు అతీతంగా బతుకమ్మను ఘనంగా జరుపుకోవాలని కోరారు. మహిళా శక్తికి బతుకమ్మ ప్రతీక అని, నిజాం--రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి చాకలి ఐలమ్మ వంటి వీరవనితలు పోరాడారని గుర్తుచేశారు. మహిళలు పైలెట్లు, సైనికులు, బిజినెస్ లీడర్లుగా దూసుకెళ్తున్నారని అన్నారు.

మహిళా సంఘాలకు కేంద్రం రూ. 20 లక్షల వరకు బ్యాంక్ లోన్లు అందిస్తోందన్నారు. పిల్లలను డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. 2029 నాటికి "నషా ముక్త భారత్" లక్ష్యంతో నవంబర్‌లో హైదరాబాద్‌లో రాజకీయాలకు అతీతంగా పాదయాత్ర నిర్వహించనున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ఈ ఫోగ్రాంల మాజీ మంత్రి కృష్ణయాదవ్, గౌతంరావు, లంకల దీపక్ రెడ్డి, ఏదెల్లి అజయ్ కుమార్ తో పాటు నియోజకర్గం మహిళా మోర్చ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నరు...



ఓబీసీ మోర్చాకు కొత్త టీమ్..

బూత్ లెవల్‌లో పార్టీకి బూస్ట్!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 6:

బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా నూతన కమిటీ పరిచయ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు బంగారి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా ప్రభారి వీరెల్లి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో ఓబీసీ మోర్చా యాక్టివ్‌గా ఉండి.. బూత్ లెవల్ వరకు పార్టీని స్ట్రాంగ్ చేయాలె అని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు అచ్చిని రమేష్, కె. చంద్రకాంత్ యాదవ్, మీడియా కన్వీనర్ వెంకటేశ్ దయాళ్‌తో పాటు నూతన కమిటీ సభ్యులు పరిచయం చేసుకుని ఫ్యూచర్ యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు.

కేబీఆర్ ఫ్లైఓవర్లకు కొత్త ప్లాన్..

ఖర్చు కూడా డౌన్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 6

: హైదరాబాద్ కేబీఆర్ చుట్టూ స్టీల్ ఫ్లైఓవర్లపై తెలంగాణ సర్కార్ బిగ్ డెసిషన్ తీసుకుంది.. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముఫ్ఖకం జా ఇంజినీరింగ్ కాలేజ్ వరకు ఫ్లైఓవర్ పనులను మేఘా ఇంజినీరింగ్‌కు అప్పగించింది. బంజారాహిల్స్, టీవీ9 జంక్షన్ పనులకు కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు ఇచ్చిన పాత ఆర్డర్లను రద్దు చేసింది. ప్యాకేజీ-1 ఖర్చును రూ.580 కోట్ల నుంచి రూ.365.85 కోట్లకు, ప్యాకేజీ-2ను రూ.510 కోట్ల నుంచి రూ.349.31 కోట్లకు సవరించింది. పనుల పరిధిలో మార్పులకు అనుమతిస్తూ జీవీ ఆర్టీ నంబరు.927 జారీ చేసింది. జీహెచ్ఎంసీ చేపట్టిన చర్యలకు కూడా ప్రభుత్వం ర్యాటిఫికేషన్ ఇచ్చింది.

ఇయ్యాల్టి న్యూస్
NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



మార్కెట్‌కి మస్త్ జోష్.. 23కె వైపు నిఫ్టీ దౌడ్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 6:

ఆర్‌బీఐ పాలసీపై బిగ్ హోప్ తో దేశీ స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్టర్లు జోరుగా బయ్యింగ్ చేశారు..ఫార్మా, ప్రైవేట్ బ్యాంక్స్, ఆయిల్-గ్యాస్ షేర్లలో దూకుడుతో సెన్సెక్స్ 685 పాయింట్లు జంప్ చేసి 73,067 వద్ద క్లోజ్ అయ్యింది. నిఫ్టీ కూడా 220 పాయింట్లు ఎగబాకి 22,776 దగ్గర సెటిల్ అయింది. 22,800 లెవల్ నిలబడితే 23ఖ దిశగా దౌడ్ అంటున్నారు మార్కెట్ ఎక్స్‌పర్ట్స్. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌లోనూ బయ్యింగ్ జోష్.. కానీ ఐటీ షేర్లలో మాత్రం ప్రాఫిట్ బుకింగ్ కాసీన్.. ముడి చమురు ధరలు తగ్గడం కూడా మార్కెట్‌కు కలిసొచ్చింది.



మెట్ల మీద సెకండ్ లేడీ
తడబాటు..యూఎస్ సెక్యూరిటీపై ఇచ్చిపడేసే నెటిజన్ల నెగెటివిటీ!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 6

:అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్ మేరీల్యాండ్‌లోని జాయింట్ బేస్ ఆండ్రూస్ వద్ద హెలికాప్టర్ మెట్లు దిగుతూ తృటిలో పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు.. తొమ్మిది వారాల చిన్నారి అలెక్‌ను బేబీ క్యారియర్‌లో ఎత్తుకుని బ్యాగ్ మోస్తూ వస్తుండగా ఒక మెట్టు తడబడి బ్యాలెన్స్ తప్పారు. సమయస్ఫూర్తితో సైడ్ రైలింగ్‌ను పట్టుకుని పడకుండా ఆపుకోవడంతో పాటు, తన బిడ్డ వీపుపై చేయి వేసి లవ్ అండ్ కేర్‌తో ధైర్యపరిచారు. అయితే ఉషా వాన్స్ పడిపోయే క్షణంలో పక్కనే ఉన్న మిలిటరీ అండ్ సెక్యూరిటీ సిబ్బంది కనీసం చేయి కూడా చాచకుండా చూస్తూ నిలబడటంపై సోషల్ మీడియాలో మైండ్ బ్లాక్ అయ్యేలా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రోటోకాల్ ఏదైనా సరే, బిడ్డతో ఉన్న తల్లికి హెల్ప్ చేయకపోవడం ఏంటని పబ్లిక్ తీవ్రంగా ట్రోల్ చేస్తూ గదర్ లేపుతున్నారు!



కౌశిక్ రెడ్డి కేసు.. కమిటీ మీటింగ్ పోస్ట్‌పోన్..!
13న అసలు సీన్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 6 :

తెలంగాణ అసెంబ్లీలో పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారంపై ఎథిక్స్ కమిటీ సీన్ మరోసారి వాయిదా పడింది. ఈ నెల 8న జరగాల్సిన మీటింగ్‌ను అనివార్య కారణాలతో 13కి పోస్ట్‌పోన్ చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి వ్యవహారంపై వచ్చిన ఫిర్యాదును కమిటీ ఇప్పటికే పలు దఫాలు విచారించింది. తన వివరణకు 6 వారాల టైమ్, అసెంబ్లీ పూర్తి వీడియో ఫుటేజీ ఇవ్వాలని కౌశిక్ కోరగా.. కమిటీ అభ్యంతరం తెలిపింది. ఇప్పుడు 13న ఏం డిసైడ్ చేస్తారోనని పొలిటికల్ సర్కిల్స్‌లో గరం గరం చర్చ నడుస్తోంది.



67 డేస్ జైలు.. ఫైనల్లీ బెయిల్!
ఉదయ్ కృష్ణారెడ్డికి రిలీఫ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 6:

లైంగిక వేధింపుల అలిగేషన్ కేసులో అరెస్టయిన ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డికి కోర్టు నుంచి రిలీఫ్ లభించింది..సుమారు 67 రోజులుగా చర్లపల్లి జైల్లో ఉన్న ఆయనకు హైదరాబాద్ ఉప్పరపల్లి కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. సహచర మహిళా ఐపీఎస్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం ఆయనను అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఉదయ్.. బెయిల్ రావడంతో జైలు నుంచి బయటకు వచ్చారు.

బార్ ఓనర్లకు నో లాస్.. కస్టమర్లకే స్వల్ప బిల్లు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 6:



ప్రివిలేజ్ ఫీజుతో బార్ యాజమానులకు టెన్షన్ అక్కర్లేదని ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు క్లారిటీ ఇచ్చారు. కొత్త ఫీజు వల్ల బార్ ఓనర్లకు నష్టం లేదని, కస్టమర్లపై మాత్రమే స్వల్ప భారం పడుతుందని చెప్పారు. ఫీజు రద్దు చేయాలంటూ బార్స్--రెస్టారెంట్స్ అసోసియేషన్ ఆందోళనపై మంత్రి స్పందించారు. గతంలో మద్యం ధరలు పెంచినా వినియోగం పెద్దగా తగ్గలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మద్యం ఆదాయం రూ.10 వేల కోట్ల నుంచి రూ.36 వేల కోట్లకు పెరిగిందని, ప్రస్తుతం రూ.40 వేల కోట్లకు చేరిందని తెలిపారు. ప్రభుత్వం లా ప్రకారమే జానేకా వెళ్తోందన్నారు.



కేంద్ర కేబినెట్ బూమ్ బూమ్ ధమాకా..
రూ. 10,000 కోట్ల ఫండ్‌తో ఇచ్చిపడేసే ప్లాన్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 6:

పీఎం మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ మీటింగ్‌లో కేంద్ర ప్రభుత్వం మైండ్ బ్లాక్ అయ్యే నిర్ణయాలు తీసుకుంది.. చిన్న, మధ్య తరహా పరిశ్రమల గ్రోత్ కోసం ఏకంగా రూ. 10,000 కోట్ల 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్'కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. టైర్-2, టైర్-3 సిటీలలోని బిజినెస్‌లలో నేరుగా ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ పెట్టి, క్యాపిటల్ కొరత తీర్చడమే దీని మెయిన్ ప్లాన్. అంతేకాదు, ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ రంగాన్ని నెక్ట్స్ లెవెల్‌కి తీసుకెళ్లేందుకు 'ఇట్లా' అథారిటీ ఏర్పాటుకు ఓకే చెప్పేసింది. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ఈ కమాల్ వార్త చెప్పగానే, పారిశ్రామిక వేత్తలంతా ఫుల్ ఖుష్ అవుతున్నారు!

క్రిశాంక్ అరెస్ట్.. కేటీఆర్ ఫైర్..
"ఫైళ్లు ఎన్ని పెట్టినా.. ఫైట్ ఆగదు!"

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 6 :



బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ అరెస్ట్‌పై కేటీఆర్ ఫుల్ ఫైర్ అయ్యారు. ఎక్స్‌లో రాహుల్ గాంధీని ట్యాగ్ చేస్తూ, రాజ్యాంగం--డెమోక్రసీపై మాట్లాడుతూనే తెలంగాణలో ప్రతిపక్షంపై కేసులు, అరెస్టులు జరుగుతున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు గుప్పించారు. సీఎం కుటుంబంపై క్రిశాంక్ చేసిన ఆరోపణలను ప్రభుత్వం కేసులతో ఎదుర్కొంటోందని కేటీఆర్ ఆరోపించారు. "కేసులు ఎన్ని పెట్టినా బీఆర్ఎస్ అవినీతి ఆరోపణలను బయటపెడుతూనే ఉంటుంది" అని స్పష్టం చేశారు. కాగా, క్రిశాంక్‌పై నమోదైన కేసుల ఆధారంగానే అరెస్ట్ చేశామని పోలీసులు చెబుతున్నారు



మాజీ మావోయిస్టులారా..
ప్రజల్లోకి రండి.. కవితక్క పిలుపు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 6 :

వేములవాడ రాజన్న సన్నిధిలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కిర్రాక్ కామెంట్స్ చేశారు. జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవకు తమ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. వారి రాకతో పార్టీ బలోపేతమవుతుందని అన్నారు. రాజన్న ఆలయ పనులను పరిశీలించిన కవిత.. కాంక్రీట్‌కు నో నో, ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మించాలని కోరారు. భక్తులు సమర్పించిన గోవులకు మేత, నీరు లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం అనుసంధానంతో సిరిసిల్ల--వేములవాడ సాగునీటి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.



హార్ముజ్ జలసంధిలో క్షిపణి బాంబు..మన ఇండియన్ నావికులకు ఇచ్చిపడేసే గాయం!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 6:

హార్ముజ్ జలసంధి ఒమన్ తీరం దగ్గర పనామా ఫ్లాగ్ ఉన్న 'ఎంటీ ఆన్ పీస్' అనే వాణిజ్య నౌకపై మంగళవారం ప్రొజెక్టైల్‌తో భయంకరమైన దాడి జరిగింది! నౌకలో 17 మంది భారతీయులతో సహా మొత్తం 19 మంది సిబ్బంది ఉండగా, దాడిలో గాయపడిన 12 మందిలో 11 మంది మన ఇండియన్ నావికులే ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒమన్ అధికారుల హెల్ప్‌తో గాయపడిన వారిని ఖసబ్ హాస్పిటల్‌కి షిఫ్ట్ చేసి ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. ఇరాన్-అమెరికా వార్ పరిస్థితులతో అక్టోబర్ ఫస్ట్ వీక్‌లోనే 7 ట్యాంకర్లపై అటాక్స్ జరిగాయి. అంతర్జాతీయ జలాల్లో సెయిలింగ్ అండ్ ట్రేడింగ్ సేఫ్‌గా సాగాలంటే ఈ వినాశకర దాడులను తక్షణమే నిలిపేయాలని భారత్ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది!



ఎల్‌నినో దెబ్బకి ద్రవ్యోల్బణం మంట.. ఆర్బీఐ పక్కా రేటు పెంపు అటాక్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 6

: ఎల్‌నినో అండ్ గ్లోబల్ ఆయిల్ మంటలతో దేశంలో ద్రవ్యోల్బణం భయంకరంగా పెరిగిపోతుంటే, ఆర్బీఐ మైండ్ బ్లాక్ అయ్యే నిర్ణయానికి రెడీ అయ్యింది! దాదాపు 21 సమావేశాల నుంచి వడ్డీ రేట్లను టచ్ చేయని ఆర్బీఐ,రేపు బుధవారం 7న జరగబోయే ఎంపీసీ మీటింగ్‌లో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 5.5 శాతానికి తీసుకెళ్లేందుకు పక్కా స్కెచ్ వేసింది. 2023 ఫిబ్రవరి తర్వాత మళ్లీ ఇదే ఫస్ట్ టైమ్ రేట్లు పెంచడం! క్రూడ్ ఆయిల్ ధరలు, డాలర్ ముందు రూపాయి నలిగిపోవడం వల్ల సవాల్‌గా మారిన ఇన్ఫ్లేషన్‌ను కంట్రోల్ చేయడానికి ఆర్బీఐ 'హాకిష్' వైఖరితో దండయాత్ర చేయబోతోంది. ఈ కమాల్ మోనెటరీ పాలసీ అప్‌డేట్‌తో మార్కెట్ వర్గాలంతా ఫుల్ టెన్షన్ మోడ్‌లో దివానా అవుతున్నారు..

కాంగ్రెస్ డ్రామాపై డీఎంకే గదర్..
రాహుల్ గాంధీ వైఖరిపై ఇచ్చిపడేసే క్వశ్చన్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 6:



ఎలక్షన్ కమిషన్ ఆఫీస్ ముందు కాంగ్రెస్, సిజెపి అంగమా చేస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ ఆపాలని నిరసనలు చేపడితే, వాళ్ల మాజీ దోస్త్ డీఎంకే మైండ్ బ్లాక్ అయ్యే రేంజ్‌లో టార్గెట్ చేసింది.. తమిళనాడులో ఓటర్ల తొలగింపుపై రాహుల్ గాంధీ స్టాండ్ ఏందో చెప్పాలని, సీఎం విజయ్‌ని చూసి భయపడుతున్నావా అని డీఎంకే నేత శరవణన్ ఎక్స్ లో చెలరేగిపోయాడు. ఫ్రెండ్‌షిప్‌ని తుంగలో తొక్కి టీవీకే పంచన చేరిన కాంగ్రెస్ డ్యూయల్ స్టాండ్స్ చూసి దిల్ ఖరాబ్ అయిందని డీఎంకే పక్కా కౌంటర్ ఇచ్చింది. పొత్తులు వదిలేసి ఫైట్‌కి దిగిన ఈ డ్రామా చూసి పబ్లిక్ అంతా షాక్ అవుతున్నారు!

ఓట్లు కట్ కా ఖేలా..? గోషామహల్‌లో
122 పేర్లపై గరం గరం!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 6:



గోషామహల్‌లో 122 మంది ముస్లిం ఓటర్ల పేర్లు డిలీట్ చేసేందుకు ప్రీ-ప్రింటెడ్ ఫాం-7లు ఇచ్చారంటూ ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. బూత్ నంబర్ 28లో ఈ దరఖాస్తులు సమర్పించారని, వాటి వెనుక బీజేపీ సానుభూతిపరుడి హస్తం ఉందని ఆయన క్లెయిమ్ చేశారు. అయితే ఈ ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కాలేదు. ఈసీ వెంటనే విచారణ చేసి, తప్పు తేలితే యాక్షన్ తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఫాం-7పై తప్పుడు డిక్లరేషన్లకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఈవో ఇప్పటికే అధికారులను ఆదేశించారు.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



నూకరాజు వైల్డ్ కార్డ్ ధమాకా.. రెమ్యూనరేషన్‌లో ఇచ్చిపడేసే సట్కా!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 6

: బిగ్ బాస్ తెలుగు 10 హౌస్‌లో గదర్ లేపేందుకు కమెడియన్ నూకరాజు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇస్తున్నాడంట.. నెల రోజుల్లో నలుగురు ఎలిమినేట్ అవ్వగానే, ఈ వీకెండ్ హౌస్‌లోకి అడుగుపెట్టి కిర్రాక్ సందడి చేయబోతున్నాడు. జబర్దస్త్‌లో ఆర్రెడీ ఆటో రాంప్రసాద్, నాటీ నరేష్ హల్చల్ చేస్తుంటే, నూకరాజు రాకతో కామెడీ నెక్ట్స్ లెవెల్ ఉండబోతోంది. ఇక రెమ్యూనరేషన్ విషయంలో రాంప్రసాద్ వారానికి రూ. 3.5-4 లక్షలు తీసుకుంటే, నూకరాజు దాన్ని మించి భారీ రేంజ్‌లో వసూల్ చేస్తున్నాడని సోషల్ మీడియాలో టాక్ నడుస్తోంది. ఈ కమాల్ వార్త విన్నాక ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుష్ అయి దివానా అవుతున్నారు..



లేత పసుపు రంగుల గులాబీ.. శివాంగి వర్మ చామంతిదారి జిలాజి!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 6:

తాజా ఫోటోషూట్‌ల తోటి సోషల్ మీడియాలో గదర్ లేపుతోంది నటి, టీవీ యాంకర్ శివాంగి వర్మ. లేత పసుపు రంగు పూల దుస్తులలా సూర్యకాంతి లెక్క మెరిసిపోతూ, తనదైన కిర్రాక్ చార్మ్‌తో అందరి దిల్‌ని కైవసం చేసుకుంది. బేఫికర్‌గా హుందాతనం ఒలకబోస్తూ, చూపు తిప్పుకోనివ్వకుండా గ్లామర్ హంగామా చేస్తోంది. ఈ కమాల్ అప్పియరెన్స్ చూసి ఫ్యాన్స్ అంతా ఫ్లాట్ అయిపోయి దివానా అవుతున్నారు. గ్లామర్‌తోటి అందరి మైండ్ బ్లాక్ చేస్తూ సోషల్ మీడియాకి బాద్షా అనిపించుకుంటోంది..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 6:

బోల్డ్ లుక్స్ తోటి బజార్లలా గదర్ లేపుతోంది మోడల్ దీక్షా సింగ్.. మాజీ మిస్ ఇండియా రన్నరప్ అయిన ఈ నటి, వైట్ క్రాప్ టాప్ అండ్ చెక్స్ ప్లాయిడ్ స్కర్ట్ వేసుకొని ఇచ్చిపడేసే అవతార్ లో దర్శనమిచ్చింది. బేఫికర్గా తన ఓన్ స్టైల్ మెయింటైన్ చేస్తూ, గ్లామర్ అండ్ ఫ్యాషన్ కి కొత్త డెఫినిషన్ ఇస్తోంది. ఈ కిర్రాక్ అప్పియరెన్స్ చూసి ఫ్యాన్స్ అంతా దివానా అయిపోతున్నారు. కమాల్ గ్లామర్ తోటి అందరి మైండ్ బ్లాక్ చేస్తూ, ఫ్యాషన్ కి అసలైన బాద్షా అనిపించుకుంటోంది..

కిర్రాక్ డ్రెస్సుల తోటా.. దీక్షా సింగ్ మజబూత్ లుక్స్!





ఎల్లో చున్నీతో వైబ్స్ నెక్స్ లెవెల్..

'ఇట్లు అర్జున' రిలీజ్ డేట్ వాయిదా బటన్ కన్ఫర్మ్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 6:

వెంకీ కుడుముల ప్రొడక్షన్‌లో 'వాట్ నెక్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్' బ్యానర్‌పై వస్తున్న యూత్‌ఫుల్ మూవీ 'ఇట్లు అర్జున' గదర్ లేపుతోంది! అనీష్, అనస్వర రాజన్ జంటగా మహేష్ ఉప్పల డైరెక్షన్, తమన్ కమాల్ మ్యూజిక్‌తో వస్తున్న ఈ లవ్ స్టోరీ అప్‌డేట్స్ నెట్టింట కిర్రాక్ వైబ్ ఇస్తున్నాయి. 'హై రే', 'చిన్ని చిన్ని' సాంగ్స్ దిల్ ఖుష్ చేసిన తర్వాత, థర్డ్ సింగిల్ 'ఎల్లో చున్నీ' అక్టోబర్ 8న రిలీజ్ కాబోతోందని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఆల్మోస్ట్ అక్టోబర్ 9న థియేటర్లలో ఇచ్చిపడేద్దాం అనుకున్నా, చిన్న బ్రేక్ ఇచ్చి రిలీజ్ డేట్‌ను అక్టోబర్ 30కి షిఫ్ట్ చేశారు. ఈ క్రేజీ అప్‌డేట్ చూసి ఫ్యాన్స్ అంతా ఫుల్ వేయిటింగ్ మోడ్‌లో దివానా అవుతున్నారు!

మోసంతో అజ్మీర్‌కి తీసుకెళ్లి దారుణం..

కామాంధుడికి యూపీ పోలీసుల పక్కా సీన్ రివర్స్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 6:



ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లాలో లవ్ అండ్ మ్యారేజ్ పేరుతో ఘోరం జరిగింది.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఒక యువతిని మోసం చేసిన అర్బాజ్ ఖాన్ అనే వ్యక్తి, ఆమెను అజ్మీర్‌కు తీసుకెళ్లి 13 రోజుల పాటు ఓ ఇరుకైన రూమ్‌లో బంధించి దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. బయటికి చెప్తే చంపేస్తానని బెదిరించి, ఆ తర్వాత ఊరి చివర వదిలేసి పారిపోవడంతో బాధితురాలు కన్నీళ్లతో కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపింది. బాధితుల ఫిర్యాదుతో సీన్ లోకి దిగిన పక్కరా పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు అర్బాజ్ ఖాన్‌ని అరెస్ట్ చేసి జైలుకు పంపించారు.

పచ్చటి చీరల పసందైన నవ్వు..అనుపమ

సొగసుకి సోప్ దివానా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 6:ఆకుపచ్చ పట్టు బ్లౌజు, పచ్చ-బంగారు చారల చీరల అనుపమ పరమేశ్వరన్ ఇచ్చిపడేసే ట్రెడిషనల్ అవతార్‌లో గత్తర లేపుతోంది.. సటిల్ చోకర్, పచ్చటి గాజులు, ఉంగరం జత చేసి తన హృద్యమైన చిరునవ్వుతో అందరి దిల్‌ని కైవసం చేసుకుంది. ఈ కమాల్ లుక్‌లో బేఫికర్‌గా హుందాతనం ఒలకబోస్తూ అందరిమైండ్ బ్లాక్ చేస్తోంది. ఈ కిర్రాక్ ట్రెడిషనల్ మెరుపులు చూసి ఫ్యాన్స్ అంతా ఫ్లాట్ అయిపోతున్నారు!





పిల్లుల చోరీల పక్కా వియత్నాం గేమ్..

క్యాట్ మీట్ గ్యాంగ్‌కి పోలీసుల ఇచ్చిపడేసే షాక్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 6:

వియత్నాంలో రాత్రి పూట బైకుల మీద తిరుగుతూ చేప ముక్కల ఎరతో ఇళ్లలోని పిల్లులను ఎత్తుకెళ్లే కిర్రాక్ దొంగల ముఠాకి పోలీసులు మైండ్ బ్లాక్ అయ్యే షాక్ ఇచ్చారు! ఏకంగా 2,700 పిల్లులను దొంగిలించి మాంసం కోసం అమ్మేస్తున్న 12 మంది ముఠాను అరెస్ట్ చేసి, 55 ఉచ్చులు, మెషిన్లను స్వాధీనం చేసుకున్నారు. అక్కడ ఏటా 10 లక్షల పిల్లులను అక్రమంగా చంపుతుంటే, 71 శాతం మంది ప్రజలు ఇప్పుడు ఈ క్యాట్ మీట్‌ను బ్యాన్ చేయాలని గదర్ లేపుతున్నారు. యజమానులకు 13 పిల్లులను అప్పగించి మిగతా వాటిని సంరక్షణ కేంద్రానికి తరలించి, ఈ అక్రమ గ్యాంగ్‌కి పక్కా చెక్ పెట్టారు!



సిటీలో కిలేడీ గ్యాంగ్‌ల హంగామా..

హైదరాబాద్ పోలీస్ భీభత్సమైన ఆపరేషన్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 6

హైదరాబాద్ నగరంలో మహిళా మోసగత్తెలు, దొంగల ముఠాలు గదర్ లేపుతున్నాయి.. నార్త్ స్టేట్స్ నుంచి వచ్చిన ఈ కిలేడీ గ్యాంగ్‌లు రద్దీ బస్సులలో, మెట్రోలలో, జువెలరీ షాపులలో కనురెప్పపాటులో నగలు, బ్యాగులు కొట్టేస్తూ మైండ్ బ్లాక్ చేస్తున్నాయి. పాత బంగారం, ఫారెన్ కరెన్సీ ఎరవేసి అమాయకులను, పెళ్లిళ్లలో బంధువుల్లా దూరి కొత్త జంట వస్తువులను మాయం చేస్తున్నారు. ఇప్పటికే మంగళ్‌హాట్, కూకట్‌పల్లి పోలీసులు కొందరిని అరెస్ట్ చేయగా, సీన్ లోకి దిగిన మఫ్టీ టీమ్స్ సర్చ్ ఆపరేషన్ వేగవంతం చేశాయి. అనుమానం వస్తే డయల్ 112కి కాల్ చేయాలని పబ్లిక్‌కి పోలీసులు పక్కా వార్నింగ్ ఇచ్చారు..

రాకా బాక్సాఫీస్ బాంబు..

ఐకాన్ స్టార్ బన్నీ సీక్వెల్ హంగామా!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 6:



అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న 'రాకా' మూవీ గదర్ లేపే క్రేజీ అప్‌డేట్‌తో సోషల్ మీడియాలో మైండ్ బ్లాక్ చేస్తోంది! రూ. 1000 కోట్ల బూమ్ బూమ్ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ కమాల్ ప్రాజెక్ట్‌లో బన్నీ త్రిపాత్రాభినయంలో ఇచ్చిపడేసే అవతార్ ఎత్తబోతున్నాడంట. భారీ యాక్షన్, విజువల్ వండర్ గ్రాండియర్‌ను కాంప్రమైజ్ కాకుండా కథను ఎక్స్‌పాండ్ చేసి, ఒకే పార్ట్ కాకుండా పార్ట్-1, పార్ట్-2గా థియేటర్లలోకి తెచ్చేలా ప్లాన్స్ నడుస్తున్నాయి. 2027 టార్గెట్‌గా ప్యాన్ ఇండియా లెవెల్లో పక్కా ప్లాన్‌తో దిగుతున్న ఈ బిగ్గెస్ట్ మాస్ విజువల్ హంగామా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కోసం ఫ్యాన్స్ అంతా దిల్ ఖుష్ అయి ఫుల్ వేయిటింగ్ మోడ్‌లో దివానా అవుతున్నారు!

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396